చరణం : కలకికి కాకి రవములు వెలుగుమన్న
పికవనసీమలో నన్నజాజి, సంపంగి, పారిజాతము
ఘుమ్మని సువాసనలతో ॥చి॥

చరణం : వసంత ఋతువున మంగళ వీణా కిన్నెర
నాదములు - మ్రోయగ
రతిని జేరి మన్మథు మదన క్రీడల దేలింప
మరలి పోయినా
మనసు కలతదీర్ప వచ్చె రఘుధీరుడు దయతో ॥చి॥

వచనం :- ఈ విధముగ చిలుకలు, పావురములు, హంసలు, గోరువంకలు ఇవన్ని సీతా రాములకు చీటిలందిస్తున్నాయి. అక్కడ వార్తలు ఇక్కడ అందిస్తూ వున్నాయి మయూరములు లేళ్ళు. ఇది ఇలా వుండగా చెలికత్తెలు సకల మధుర పక్వాన్నములు, పాయసములు, పిండివంటలు, షడ్రసాన్నములు ఇవన్ని సీతాదేవి తయారు చేయించి శ్రీరామచంద్రునికి చాటుగా పంపిస్తున్నది.

ఇలా తిరిగే చెలులు గోడకు కొట్టే యట్లు బీమల బొంగులు యెలా వుంటాయో చూడండి ఆ రీతిగా సీతమ్మ దగ్గర నుండి రాముడి దగ్గరకు, రాముడి దగ్గర నుండి సీతమ్మ దగ్గరకు ఆ రీతిగా తిరుగుతున్నారు.

శుభలేఖలు తీసుకున్న కౌసలేయ, సుమిత్రేయ, కైకయ దేశ దేశ రాజన్యులంతా విచ్చేశారు. నవరత్న ఖచితమైన అద్దాల మండపము తయారు చేశారు. ముత్యాలముగ్గులు.పగడపు స్థంభాలు, అనేక శిల్పాలలు, ద్రాక్ష గుత్తుల తోరణాలు, పచ్చని తోరణాలు, పసుపు కుంకుమలు, గాజులు, రాశులుగా ఇలా మిథిలానగరం కోలాహలంగా విద్యుద్దీపాలతో స్వర్గంలాగుంది

**శంకరాభరణం — ఆది**

పల్లవి : నలుగు వేసిరి రామ లక్ష్మణులకు
అనుపల్లవి: భరత శత్రుఘ్నులకు ముత్యాల పీటలపై ॥న॥

నలుగు వేసిరి జానకి కన్యకు
వాత్యంబుగా - శాంతా అరుంధతిచెల్లను ॥న॥

మైనది, ఆ రాక్షసుడు, నా దశరథాత్మజునకు ఎట్టి అపదల పాల్జేసెనో, ఎవరికి లొంగని రాముడు, సీతా లక్ష్మణా కాపాడుము, కాపాడుము అని ఆక్రందన చేయునా, తమ్ముడవై అన్న ప్రాణాపాయములోనున్న కాపాడలేవా అని నిందించు చున్న జానకిదేవి పాదముల వ్రాలి. కన్నీళ్ళతో కడుగుతూ అమ్మా! అది రాక్షసుల మాయకావి, రాముని మాట కాదు. మహా కోపమున సీత, ఛీ! మూర్ఖుడా! చాలిం పుము నీ వక్క విసయము.

ఉ॥ నమ్మితి నీకు పాదములటంచు - నమ్మించి మమ్ము
వెంబడించెడి దుర్మదాంధుడవు - యెఱుంగక మోసపోతిమి
"హా!" రఘురామా "హా" రఘురామా
ఇంకేమి చేయుదును. విర్భాగ్యుని నమ్మి మోవపోతిమే

మంజరి : అన్న భార్యమ నపహరింపగ
తలచితివేమో నీ మదిలో
నన్ను తాకగా నీ తరమౌనా
యెఱుగ నైతిన్ నీ మదిని

వచనం :- అని ఇట్లు దుర్భాషలాడిన సహింపజాలక జానకిదేవి పాదములబడి

ఉ॥ రాక్షస మాయలంచు వచింపవు నమ్మవు నాదు మాట
ఏమని వచింతు తల్లి, విను మెప్పింపగ నేరనైతి నేను
క్రన్నన వత్తునంచు తా జనె రాముడు ఎన్ని చెప్పినన్
సీతమ్మను కావుమంచు, వచించిన సంశయమందుచుంటినే

వచనం :- జగన్మాతా నీకు తెలియని ధర్మములు కలదా! కలవా తల్లి

వం॥ తల్లిదండ్రుల మరపించు తల్లిదండ్రులము
అన్నదమ్ముల మరపించు అన్నయమము
బంధుజనుల మరపించు భాను తేజమము
పాపకర్మల ద్రుంచు కల్యాణ రాము నమ్ముకొంటి

వచనం :- "తల్లి, నీవేవా ఇట్లు మాటలాడుట" వితుసమయినా మిము యెడ బాయ వలదనిన రామాజ్ఞను పాలించితివేగాని, నాకు మీయెడల కపటమేమాత్రం లేదు. అంత సీత మొగమావలకు త్రిప్పుకొని, ఇక నీ మాటలు నమ్మజాలను. నా

కోరుకొన్న వరము చేత
కోమలాంగ దూరమైతి ॥ఇ॥

వచనం – అని వగచి, వగచి, ఏమీ తోచక నలుదిశలు పరికింప, ఋష్య మూక పర్వతముగ, దశకంఠుడు పోవుచున్న సీత తన పైట చెరగు చించి, నగలు మూటకట్టి ఋష్యమూకంపై విసరివైచె. అంత రావణుడు లంకకు పోయి, అశోక వృక్షము క్రింద సీతనుంచె.

పద్యగాలలో రాముడు తమ్ముడా లక్ష్మణా
జగన్మోహిని — రూపకం

పల్లవి : ఏ పాపము యెఱుగనట్టి – సీతను యెడబాసితివా
నా పాపమో నా పాపమో – నిర్భాగ్యుడనై తపింప ॥ఏ॥

చరణం : యెంత కన్నెరుగనట్టి – సుకుమారి నా సతిని
రాక్షసుల కర్పించినట్టి – రణశూరుడా ఈ రాముడు ॥ఏ॥

వచనం – "ఇది రాక్షసుల మాయగాని వేఱుగాదు" "సౌమిత్రి అడవారు. భీరులని నీవెరుగవా జానకిని ఎడబాసి పోవలదని ఎన్ని విధంబుల చెప్పినను వినక నీవు వచ్చినందులకు రాక్షసుడెవడో సీతను గొనిపోయి వుండవచ్చు" 'హా' సీతా జగదేక పావనీ అని పతికిలబడి

సీ॥ యెన్నడు కోరని విచిర
లేడి కావలెనని యేల కోరినావు
కోరినంతనె దాని మర్మంబు తెలియక
తెచ్చుటకు నేనేల యేగవలయు
యేగినంతనె రాక్షసుడు జచ్చి,
'హా' లక్ష్మణాయని యర్చనేల
వినియు వాడు వీరత్వ మెంచక
లక్ష్మణుని తోడేల బాపుకొంటి

గీ॥ యేమని వచింతు. ఈ విపరీత విధిక
లక్ష్మణా ఈ నాకింత జరిగె,
బ్రతికి యుండిన సీతనే గాచుకొందు
లేక యుండిన రాముడే లేక యుండు

## మోహన — ఆది

పల్లవి : మోహనరూపా శ్రీరామా

అనుపల్లవి నిరతము నిన్నే మదిలో కొలతును ॥మో॥
పడతి సీతకై పరితాపమేల
పాపాత్ముల జేవిక్కి తపించె
అధముని త్రుంచీ ఆర్తిని బాపీ
ఆ జగన్మాతను ఆదుకో స్వామీ ॥మో॥

వచనం :- రామచంద్రా యని చెప్పబోవు సమయమున ఓ జటాయు పక్షిరాజా! సీతయను నా అర్ధాంగ లక్ష్మి యటనయినా అగుపడెనా? రామభద్రా! రావణుడనే రాక్షసుడు సీతను గొనిపోవుచుండ ఆ జగన్మాతను కాపాడనెంచి. రావణునితో యుద్ధం చేసి నఖములచే భర్జించి వాని శరీరమెల్ల చిత్రవధ చేసితిని. తుదకు నా రెక్కలు నరికి ప్రాణావశిష్టుని జేసె.

సీతమ్మ కరుణ వలన ఈ వార్త మీకు తెలుప పాణములతో నిలుచుంటిని. ఇక నా ప్రాణములు దొంగె నిలమట లేదు ఇక పాణములు విడవెద మీ తండి దశరథునకు ప్రియమిత్రుడ. నీకు తండ్రి సమానుడను. కాబట్టి మీ తండ్రికి చేసినట్లు నాకూ ఉత్తరక్రియలు చేయుము అని జటాయువు చెప్పాడు. పట పట పళ్ళ గీటి నేత్రములు అగ్నికణముల రాల్చుచు అరే పాపాత్ముడా రావణా ఇక నీ ప్రాణములు నిలమట కల్ల.

గా॥ అరెరె క్రూరవనూజాధమా రణశూరుడు సూర్య
వంశ సంజాతుడు రఘుకులాన్వయుడు శ్రీరఘు
రాముని ధర్మపత్ని వైదేహిని నపహరి చిన నపది
తలలు కోదండంబున డొల్ల చేసెద పృథివ్యాది పంచ
భూతంబుల సాక్షిగా కామకొమ్మికన్

వచనం - ఓ పక్షిరాజా! అతడెచ్చోట నివసించునో తెల్ప వేడిన రామా, రామా, రామా యని మూడు మాటాడక జటాయువు పాణములు విడచె. వాని నుండి వెలుగు వచ్చి రామునిలో లీనమయ్యె. మంచి గంధములతో జటాయువుని దహనం చేసి కొంత వరకు విచారించి రామలక్ష్మణులు జనుచుండిని ఆ ఘోరారణ్యమున పోవుచుండ కబంధుడనే రాక్షసుడు తన రెండు చేతులతో రామలక్ష్మ

దశకంఠు వరస సల్లాపములతో
ఎన్నియో వేల వీణ మృదంగ శృంగార
వాయిద్య గోష్ఠుల నోలలాడు సమయమున
వింగికెగసి
రావణుని చూచి

### కమాచి — త్రిపుట

పల్లవి : కలుగు లంక సమస్తమున్ వెతకి చూచి

చరణం : లేదు సీత లోకైక మాత ॥క॥
సీత జగతిలో లేకయున్న
విశ్వరూపుడనై నాలో చూచెదను
సన్నెదిరించు రాక్షస మల్లుల
యమ లోకంబుల కంపుదును

చరణం : సీత ఇచ్చట లేకపోయెన
చిచ్చు పెట్టెద లంక నంతను
పోతరించిన దుష్ట దనుజుల
పోదోలెద యముని పాలికి ॥క॥

వచనం :- అంత మారుతి గగనమున కెగసి కోట బురుజు మీద చేరి ఇంతులతో పెనుగులాడుచున్న రావణుని చూచి మండోదరిని సీతగా భ్రమించి కనుల బాష్పముల రాల్చి సీతయే అవునా అని అనుమాన పడుచున్న శ్రీరాముడు హనుమ సంశయము తీర్చి పతివ్రత వానికి లొంగునా యని మొక్కు చెంపలేసుకొని రామా రామా అను సమయమున విభీషణుడు హనుమను చూచి, విషయంబు లెరిగి రాముల దూతా, హనుమా త్రికూట పర్వతమున గూఢపురంబున సీతకలదని విభీషణుడు తెలిపిన రామదూత హనుమ అందు జొరబడియె.

### భైరవి — ఆది

పల్లవి : శ్రీరాముడన నెవ్వడు - శ్రితజన రమణుడు

అనుపల్లవి పాలకడలిలో శయనించిన - పరమాత్మ యతడు

చరణం : సరగున రాక్షసుల దునిమి - వరగున భక్తుల దరి జేర్చి
అవనీపతులకు మిన్న - అవతారమూర్తి యన్న ॥శ్రీ॥

సీ॥ యత్వరి వారవు ఏ వూరు నియ్యది
తెప్పు జా లోర తిరదంబుగాను
వాలి కుమారుడ శ్రీరామ దూతను
సీత గరప వచ్చిన నేర్పరిని నేను
మండోదరికి నీవు మతుడవవుట
నాకు కుమారుడగుదువీవు
నీ బావు దప్పించి వినుగావ వచ్చిన
నా మాట విని రాము శరణు వేడు

గీ॥ దొంగ చాటుగ నీ తండ్రి దెబ్బగొట్టి
తండ్రి ఋణము దీర్చ నా సైన్యమున జేరు మీవు
నిను వంక నిరికించి నీ నాతి చెరబట్టి
నను గన్న తండ్రి వీరుడగు వాలిరా రావణుండా

వచనం :- ప్రతుక దలచిన నా మాట నమ్ముము నీత్రైలోక్యములో వీరులున్న నా పాదము కదలింపుమనుము నా పాదము కదిపిరేని రాముని జయింతు వారే అన అంగదుడు తన కుడి పాదము నిట్ట నిలువున నిలిపె. మంత్రులు కుంభ నికుంభ ధూమ్రాక్ష విరూపాక్ష మకరధ్వజ, కంపన, అనుకంపన, ఋుంగుడు యనమంత్రుగురు మంత్రులు అంగదుని పాదము కదల్పనేరరైరి.

శా॥ దనుజానీకము బంధుగుల్ గురువులు
కోటి బోధించి మారణరంగ విహార
వీరభట శ్రేయోధి సంపేక్ష నేడు
యొక వానర పాదంబు కదల్ప నేర
కకటా భటావళి విక్రమ స్ఫూర్తి భగ్నాంగులై

వచనం ;- రావణా నీ సభలో వీరుల ప్రతాపంబింతేనా! కోతి కాలు కదుప లేని మీరా రాముని జయింతుట అన్నా! దశకంఠు నే కదిలింపెద నని అంగదుని పాదం పట్టుకొనబోవ

ఉ॥ లంకాధీశుండు పాదంబు కదుప బోవ
పై కెగసి అంగదుడు పలికెనిట్లు కోతి
పాదములకు శరణని వేడెనేల రాము
పాదంబు లాశ్రయించి జానకిని అప్పగించి బ్రతుకుమీవు

మంజరి : అతికాయుల మహాకాయులగు రాక్షసుల ఐంపె
సరసిజనాభుడు శ్రీరామచంద్రుని మండోదరి
శరణు వేడుమని తెలిపె కొడుకును గూల్చిన
కారణంబున దశకంఠుడు చయనించె
సమరమందు లక్ష్మణునిపై గంటల శక్తిని వైచె

వచనం :- గంటల శక్తి వలన మూర్ఛిల్లిన లక్ష్మణుని హనుమ గొనిపోయె. శ్రీ రామచంద్రుడు అంకమున జేర్చి ఇట్లు దుఃఖించె.

శివరంజని — ఖండగతి

పల్లవి : నతి గావ జనుదెంచి నిను బంపుకొన్నాద
నాకన్న నిర్భాగ్యులు లేరయ్య సౌమిత్రి ॥న॥

అనుపల్లవి తండ్రి మాట విల్చ వనములందు జేరి
పడరాని ఐదుములన్ బడితివి కఠినజన్మ విలిపితివి ॥న॥

ప్రాణసముడగు నా లక్ష్మణు లేక బ్రతుకనేర్చునే రాముడు
జీవంబులు దొరగు గాని ॥న॥

సీ॥ మరలి వచ్చిన రాముగని సుమిత్ర
ఏడి నా లక్ష్మణుండన్న ఏమనందు
గురు బంధు మిత్రులు తమ్ములు
ఏడి లక్ష్మణుండన్న ఏమనందు
కఠిన శిక్ష విధించి కావకేగిన
నా సతి ఏడి యన ఊర్మిళకు ఏమనందు
దాయాది వైరంబు జూపి లక్ష్మణు ఐంపి
వచ్చితిరాయన్న నేమనందు

గీ॥ జగము వందున గల కష్టమెల్ల
నన్నె కోరి వచ్చెనేమొ నా వెలికాడా
విభీషణా వేగబోయి అగ్ని
గల్పింపుమా నేనందు బడుదు

వచనం ;- ఆ శ్రీరామచంద్రుని మాటలకు అందరు ఘొల్లుమని ఏడ్చి స్వామి

